సంపుటి - 6 మే - 2023 సంచిక - 9

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం............................................3

వినయం ...........................................................6

మహా శుక్రవారం ..............................................8

పునీత అతనాసియను .......................................10

బైబిల్ దర్శనం...................................................12

శుభవచనం బైబిల్ క్విజ్.....................................15

ఇంద్రధనుస్సు.....................................................17

ఏంజెల్స్ కార్నర్..................................................18

యువ స్పందన ..................................................19


బైబిల్ దృశ్యమాలిక.............................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు........................23










**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో | ఫాదర్ ఎబిన్

Mr. M. సత్యం | సిస్టర్ క్రిస్టీన CMC

Mrs. K. శ్రీలత | Mr. J. లూర్ధు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**నా మొర వినుమని నేను వేడుకొనగా**

**నీవు నా ప్రార్థన నాలించితివి.**

**నేను నీకు విన్నపము  చేసినప్పుడు,**

**నీవు నా చెంతకు వచ్చి, భయపడకుమని**

**పల్కి నాకు అభయమిచ్చితివి.**

**విలాప గీతాలు 3,56-57)**

| మార్చి నెల<br>శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు | మార్చి నెల<br>ఇంద్రధనుస్సు  విజేతలు |
|---|---|
| మొదటి  బహుమతి | మొదటి  బహుమతి |
| డి. లిల్లీ పుష్ప, అనుకోడ | జి. మధునిక, రాంపూర్ |
| రెండవ  బహుమతి | రెండవ  బహుమతి |
| కె. స్వేత, ఇంద్రవెల్లి | కె. కార్మెల్ ఇవాన్‌జిలిన్, బెల్లంపల్లి |
| మూడవ  బహుమతి | మూడవ  బహుమతి |
| బి. భారతి, గొల్లపల్లి | ఎ. సువర్ణ వల్లి, మంచిర్యాల |
| బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి | బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి |

# తండ్రి గారి సందేశం....



## తపస్సు కాలం - నూతన జీవితానికి నాంది

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

"మానవుడు కేవలం రొట్టెవలననే జీవింపడు. కాని దేవుడు వచించు ప్రతివాక్కు వలన జీవించును" (మత్తయి 4,4). యేసు బప్తిస్మము పొంది నీటి నుండి వెంటనే వెలుపలకు రాగా అప్పుడు ఆకాశము తెరవబడి దేవుని ఆత్మ పావురము రూపమున తనపై దిగివచ్చుటను చూచాడు. అప్పుడు ఆకాశము నుండి ఒక దివ్యవాణి "ఈయన నా ప్రియమైన కుమారుడు. ఈయనను గూర్చి నేను ఆనందించుచున్నాను" అని వినిపించింది (మత్తయి 3,16-17). దేవుని ఆత్మచే అభిషేకమును పొందిన యేసు నలభై రోజులు ఉపవాసము ఉండి ప్రార్థనలో గడిపాడు.

ఈ నలభై రోజుల సిద్ధపాటు యిస్రాయేలు చరిత్రను మనకు గుర్తుచేస్తుంది. మోషే నలభై దినముల పాటు ఉపవాసము ఉండి దేవునికి ప్రజలకు మధ్యలో చేయబడిన ఒడంబడికకు ఆధారమైన పది ఆజ్ఞలను దేవుని నుండి పొందాడు. దేవుడు యిస్రాయేలు ప్రజలను నలభై సంవత్సరాల పాటు ఎడారిలో పరీక్షకు గురిచేసాడు. యిస్రాయేలు ప్రజలు ఆ పరీక్షలో ఓడిపోయారు. దేవుని కుమారుడైన యేసు ప్రభు కూడా ఎడారిలో శోధింపబడ్డాడు. కానీ ఆయన సైతానుపై విజయమును సాదించాడు.

యేసు సైతానుచే శోధింపబడుటకు ఆత్మవలన ఎడారికి కొనిపోబడ్డాడని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. (మత్తయి 4,1; మార్కు 1,13; లూకా 4,2) మానవులను దేవుని నుండి దూరం చేయాలనీ దేవుని ప్రణాళికకు వ్యతిరేకంగా మానవులు పాపం చేయాలనీ సైతాను శక్తి నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. సైతాను ఆదితల్లిదండ్రులైన ఆదాము ఏవను శోధించి వారిని ఓడించాడు. ఆ క్షణము నుండి మానవులపై సైతాను అధికారం ఆరంభమయ్యింది. దేవుని చేత ఎన్నుకోబడిన వారు కూడా సైతాను శోధన ముందు నిలబడలేకపోయారు. మానవులను సైతాను బంధకాల నుండి విడిపించడానికే యేసు ప్రభు మానవ రూపం దాల్చాడు. అందుచేతనే, యేసు ఎడారికి నడిపింపబడ్డాడు. సైతానుకు నిలయమైన ఎడారిలో యేసు ప్రభు సైతానును ఓడించటానికే ఆత్మ ఆయనను అక్కడకు నడిపించింది.

యేసు ప్రభు తన జీవితాంతం సైతానుతో అలుపెరుగని పోరాటాన్ని సాగించాడు. "మాకు ఒక గురుతు చూపుము" అని రొట్టె కొరకు మాత్రము వచ్చిన ప్రజలు, సిలువ మరణం వద్దని యేసు ప్రభువుకే హితబోధ చేసే శిష్యులు - ఒక రకంగా ఇవన్నీ కూడా శోధనలే. ఇవన్నీ కూడా దేవుని ప్రణాళిక నుండి యేసు

ప్రభు ప్రక్కకు వైదొలగాలనే ఉద్దేశంతో కూడుకున్న శోధనలే. ఎడారిలో యేసు ప్రభు గురైన శోధనలు అన్ని శోధనలకు పరాకాష్ట వంటివి.

ఈ సంఘటన ఎడారిలో యేసు మరియు సైతాను మధ్యలో జరిగినది. ఈ సంఘటనకు ప్రత్యక్ష సాక్షులు ఎవ్వరు లేరు. యేసు ప్రభువే ఈ విషయాన్ని శిష్యులకు చెప్పి ఉండవచ్చు. తండ్రి చిత్తమును నిరంతరం పాటించాలని యేసు ప్రభు ఈ శోధనను ఉద్దేశించి శిష్యులకు బోధించి ఉండవచ్చు.

మనం మన జీవితంలో ఎదుర్కొనే ఏదైన పరిస్థితికి జవాబుగా, స్పందనగా కూడా శోధన మన ముందుకు రావచ్చు. నలభై రోజుల పాటు ఉపవాసమున్న యేసుకు ఆకలవుతుంది. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని "నీవు దేవుని కుమారుడవైనచో ఈ రాళ్ళను రొట్టెలుగా మార్చుము" అని సైతాను శోధించాడు (మత్తయి 4,3). యేసు ప్రభు తన అవసరం కోసం అద్భుతము చేయాలని సైతాను భావించాడు. కానీ అంతకు మించిన అర్థం ఈ మాటల్లో దాగి ఉంది.

యేసు ప్రభు ఆకలి తీర్చుకోవడానికి కష్టపడనవసరం లేకుండా, కేవలం మాటతో రొట్టెను సిద్ధం చేసి ఆకలి తీర్చుకోవచ్చు. కానీ ఆయన ఆ విధంగా చేయలేదు. ఎడారిలో యిస్రాయేలు ప్రజలకు ఆకలైనపుడు దేవుడు వారి కోసం మన్నాను కురిపించాడు. దేవుని కుమారుడైన యేసు ప్రభు ఈ లోకాన్ని రక్షించటానికే వచ్చినట్లయితే అద్భుతం ద్వారా అందరికి ఆహారాన్ని పంచిపెట్టడం అత్యుత్తమమైన విధానం అని మనం భావించవచ్చు. కాని ఇది శోధన. "నిన్ను విశ్వసించుటకు మాకు ఏమి గురుతును ఇచ్చెదవు? ఏమి చేసెదవు అని వారు మరల ప్రశ్నించిరి. 'వారు భుజించుటకు ఆయన పరలోకమునుండి ఆహారము ప్రసాదించెను అని వ్రాయబడినట్లు మా పితరులకు ఎడారిలో మన్నా భోజనము లభించెను' అని వారు ఆయనతో చెప్పిరి" (యోహాను 6,30-31).

సైతాను ఇచ్చిన ఈ సలహా చూడటానికి ఆకర్షణీయంగా, సబబుగా ఉన్నా అది శోధన అని యేసు ప్రభు గ్రహించాడు. యేసు ప్రభు తన బహిరంగ జీవితాన్ని ప్రారంభించక ముందు తన నిర్ణయాన్ని, విధానాన్ని ప్రకటిస్తున్నాడు. ధృడమైన నిశ్చయంతో యేసు ప్రభు "మానవుడు కేవలము రొట్టెవలననే జీవింపడు. కాని దేవుడు పలుకు ప్రతి వాక్కు వలన జీవించును" (మత్తయి 4,4). ఈ మాట ద్వారా యేసు ప్రభు మనకు రెండు విషయాలను బోధిస్తున్నాడు.

మొదటిది, దేవుని వాక్యం సజీవమైనది, అది మనకు జీవమునిస్తుంది. కొన్ని వాక్యాలను ధ్యానించడం ద్వారా ఈ విషయం అర్థమవుతుంది. "ఏలయన, క్షయమైన బీజము ద్వారా కాక సజీవమును, శాశ్వతమగు దేవుని వాక్కు అను అక్షయమగు బీజము ద్వారా మీరు నూతన జన్మము నొందితిరి.... దేవుని వాక్కు ఎల్లప్పుడును నిలుచును" (1 పేతురు 1,23-25). "నీ వాక్కులు నా నోటికి తీయగా నున్నవి. తేనె కంటె మధురముగా నున్నవి" (కీర్తన 119,103). "నీవు నీ పలుకులను నాకు విన్పింపగా నేను వానిని భుజించితిని. దేవుడవు సర్వశక్తిమంతుడవునైన ప్రభూ! నేను నీ వాడను కనుక నీ వాక్కులు నాకానందము కలిగించెను. నా హృదయముకు ప్రమోదము చేకూర్చెను"

(యిర్మీయా 15,16). ఆ శతాధిపతి ఆయనతో, "ప్రభూ! నీవు నా యింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను. నీవు ఒక్క మాట పలికిన చాలును. నా సేవకుడు స్వస్థతపొందును" (మత్తయి 8:8). శారీరక భోజనం మనకు కేవలం శారీరక బలానిస్తుంది కానీ దేవుని సజీవ వాక్యం మనకు శారీరక జీవమును, స్వస్థతను, నిత్యజీవానిస్తుంది.

రెండవది, యేసు ప్రభు భోజనాన్ని మరియు భోజనానికి ఉన్న ప్రాధాన్యతను తక్కువ చేయట్లేదు కానీ ఈ లోక జీవితంలో భోజనము కన్నా విలువైనవి అనేకం ఉన్నాయి అని ఆయన మనకు నేర్పిస్తున్నాడు. "మొదట ఆయన రాజ్యమును, నీతిని వెదకుడు. అప్పుడవి అన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6,33). మానవుని ఆకలి మరియు దాహం కేవలం భోజనంతో సంతృప్తి చెందేది కాదు. ఈ లోక సిరి సంపదలు ఎన్ని ఉన్నా ఇంకా ఏదో కావాలని మనం తపిస్తుంటాము. మన జీవితం శ్రేష్ఠమైనది. ఈ శ్రేష్ఠమైన జీవితంలో అత్యున్నతమైన దైవరాజ్యమును వెదకటం మన బాధ్యత. భౌతికమైన వస్తువులకు మనం బానిసలం కారాదు. మనం స్వతంత్రముగా జీవించాలి. "మీరు నా మాటపై నిలిచియున్నచో నిజముగా మీరు నా శిష్యులై ఉందురు. మీరు సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్ము స్వతంత్రులను చేయును" (యోహాను 8,31-32).

ఎప్పుడైతే దైవరాజ్యము మనపై ఉంటుందో అప్పుడు మనం క్షమను, ప్రేమను, నిరీక్షణను, కరుణను కలిగి ఉంటాము. ఇదే యేసు ప్రభు మనకు నేర్పించే గొప్ప సత్యం. దేవుని చిత్తానికి మనలను మనం పూర్తిగా సమర్పించుకుంటే మనం మన స్వార్థాన్ని మాత్రం చూసుకోకుండా ఇతరులతో మనకున్నది పంచుకోవటానికి ప్రయత్నిస్తాము. మంచిని పంచే విధంగా, కలిసి జీవించే విధంగా మన జీవితం మారాలని ప్రార్థిద్దాం. సైతాను శోధనలకు లోను కాకుండా దేవుని వాక్య శక్తితో అన్నింటిని జయించి క్రీస్తు అనుచరులుగా జీవిద్దాం. దేవుడు మనలను దీవించును గాక. ఆమెన్.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# వినయం

1. “ఆయన కృపను ఎక్కువగా ఇచ్చును. ఏలయన, దేవుడు అహంకారులను ఎదిరించును. వినమ్రులకు కృపను అనుగ్రహించును. అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది” (యాకోబు 4,6).

2. “వినయవంతులను సన్మార్గమున నడిపించును. దీనాత్ములకు తన మార్గమును బోధించును” (కీర్తన 25,9).

3. “మీకు ఇది తగదు. మీలో ఎవడైన గొప్పవాడు కాదలచిన అతడు మీకు పరిచారకుడై ఉండవలెను. మీలో ఎవడైన ప్రముఖుడుగా ఉండదలచిన అతడు మీకు బానిసయై ఉండవలెను. ఏలయన మనుష్య కుమారుడు సేవించుటకే గాని, సేవింపబడుటకు రాలేదు. ఆయన అనేకుల రక్షణార్థము విమోచన క్రయ ధనముగ తన ప్రాణమును ధార పోయుటకు వచ్చెను” (మార్కు 10,43-45).

4. “ఏలయన, అసూయ స్వార్థపరత్వములు ఎచట నుండునో అచట అలజడియు సర్వ విధములగు నీచ కార్యములును ఉండును” (యాకోబు 3,16).

5. “పొగరు బోతునకు అవమానము తప్పదు. వినయవంతునకు విజ్ఞానము అలవడును” (సామెతలు 11,2).

6. “గర్వముతో విఱ్ఱవీగుచు మాటలాడకుడు. అహంకారోక్తులు నోట రానీయకుడు. ప్రభువు సమస్తము నెరిగినవాడు. సమస్త కార్యములు పరీక్షించువాడు” (1 సమూవేలు 2,3).

7. “స్వార్థముతో గాని అహంభావముతో గాని, ఎట్టి పనియు చేయకుడు. వినయాత్ములై ఇతరులను మీ కంటె అధికులుగా భావింపుడు. ప్రతిఒక్కరు కేవలము స్వార్థమునే చూచుకొనక, పరస్పరము ఉపకారులై ఉండవలెను” (ఫిలిప్పీ 2,3-4)

8. "అందరి యెడల సమతా భావము కలిగియుండుడు. హెచ్చైన వానియందు మనస్సు ఉంచక, తక్కువైన వానిని కోరుడు. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనకుడు" (రోమీ 12,16).

9. "యువకులారా! మీరును అట్లే మీ పెద్దలకు విధేయులై ఉండుడు. మీరు అందరును వినయము అను వస్త్రమును ధరింపవలెను. ఏలయన, 'దేవుడు అహంకారులను ఎదిరించి, వినయశీలురను కటాక్షించును" (1 పేతురు 5,5).

10. "ఎవడు మొదటివాడు కాగోరునో వాడు అందరిలో చివరివాడై, అందరకు సేవకుడుగా ఉండవలయును అని పలికెను" (మార్కు 9,35).

11. "ప్రభువు తన ప్రజలను గాంచి ప్రీతి చెందెను. దీనులకు విజయమును ప్రసాదించెను" (కీర్తన 149,4)

12. "వినయము, దైవభీతి కలవాడు సంపదలు, గౌరవము, దీర్ఘాయువు బడయును" (సామెతలు 22,4)

13. "ఆ ప్రవాహము మిమ్ము మాటిమాటికి తాకును. ప్రతి ఉదయము మిమ్ము బాధించును. ఈ విషయము నర్థము చేసికొందురేని మీరు భయకంపితులగుదురు" (యెషయా 29,19).

14. "తనను తాను తగ్గించుకొని ఈ బాలుని వలె వినమ్రుడుగా రూపొందు వాడే పరలోక రాజ్యమున గొప్పవాడు" (మత్తయి 18,4).

15. "ఓయి! మేలైనదేదో ప్రభువు నీకు తెలియజేసియే ఉన్నాడు. నీవు న్యాయమును పాటింపుము, ప్రేమతో మెలగుము. నీ దేవుని పట్ల వినయముతో ప్రవర్తింపుము. ప్రభువు నీ నుండి కోరుకొనునది ఇదియే" (మీకా 6,8).

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2022 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక ఫిబ్రవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/–లు, రెండవ బహుమతి రూ॥ 8,000/–లు, మూడవ బహుమతి రూ. 6,000/– సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**




# మహా శుక్రవారం

ప్రపంచంలో ఒది ఒక శుభదినం, పర్వదినం, సుదినం మాత్రమే కాదు, ఒక ఆశ్చర్యమైనటువంటి, విచిత్రమైనటువంటి దినం కూడ. ప్రపంచంలో మీరు ఏ చరిత్ర చదివినా, ఏ సంస్కృతి చదివినా, ఏ కాలంలోకి వెళ్ళి చూసిన, ఏ మహా పురుషుణ్ణి చూసినా, అతని చరిత్రను చదివినా మీరు ఎప్పుడు కూడ మరణాన్ని శుభంగా పిలిచిన, పరిగణించిన లేక మరణం శుభంగా పరిణమించినటువంటి పరిస్థితి లేదు. ఒకే ఒక్క క్రీస్తు మరణం శుభ శుక్రవారమని పిలువబడింది, పిలవదగింది కూడ! ఎందుకంటే మిగిలిన మరణాన్నింటిని మింగేసిన మరణం అది. అదీ క్రీస్తు మరణం! మన దేశంలో మరణం సంభవించనక్కరలేదు, మరణం అన్న మాటను పలకడమే పెద్ద చావుకొచ్చిన పరిస్థితి. చావు అని మన నోటితోటి అనలేం. భారతీయులం, అంత భయం. అది ఎక్కడొచ్చి మీద పడుతుందోనని, చాలామంది క్రైస్తవులకు కూడ ఉంది ఇది. అందుకే మనం సమాధి అయిన తరువాత పోయిన వారి ఇంటికి వెళ్ళి, దీపం చూసి కాళ్ళు కడుక్కొని వస్తాము. దయ్యాన్ని మోసం చేయలేం మనం. రావాలంటే మన ఇంటికి వచ్చేస్తుంది. కాని క్రైస్తవులు మర్చిపోయినటువంటి ఒక మహాసత్యం ఏమిటంటే అదీ శుభ శుక్రవారానికి సంబంధించిన సత్యం. ఆయన మరణానికి సమాధి చేసేశాడు. సాధారణంగా మరణించిన వాళ్ళను సమాధి

చేస్తారు. కాని ఈయన మరణాన్నే సమాధి చేశారు. అందుకే మరణాన్ని ఒక పండుగగా చేసుకోవడం. మీరు ఎంత గొప్ప వ్యక్తుల జీవితాన్నిలనైన చూడండి. వర్ధంతిని వారు ఎప్పుడూ పండుగగా చేసుకోరు. అందుకనే మీరు బయట దేవుళ్ళు గురించి వినేటప్పుడు వాళ్ళ జయంతులే వాళ్ళ పండుగలు. వాళ్ళ పుట్టిన రోజులే వాళ్ళపండుగలు. తెలుగు కాలెండర్‌లో ఏది ఉన్నా వాళ్ళ పుట్టిన రోజులే వాళ్ళకు పండుగలు. మనం ప్రభుది పుట్టిన రోజు ఒక్కటే పండుగ కాదు, ఆయన మరణించిన రోజు కూడ పండుగే! నభూతో నభవిష్యత్ మరొకరు లేరు ఇలాగా! బైబుల్‌లో రాయబడిన మాట ఏమిటంటే హెబ్రి పత్రిక 2వ అధ్యాయం 13వ. వచనంలో ''మరణ భయంలోంచి మనల్ని విడిపించడానికి ఆయన మరణంలోనికి ప్రవేశించాడు". ఈ రోజు మనల్ని మనం ప్రశ్నించుకుందాం.

ఈ మహా శుక్రవారం, శుభ శుక్రవారం నాడు మనలో ఎంతమందికి మరణ భయం పోయింది? మనకింకా మరణ భయం ఉంటే చర్చిలో మనం పాడిన పాటలు, పార్థనలు ఇవన్నీ వ్యర్థమే! ఈ మహా శుక్రవారంనాడు మన క్యాతలిక్ సంఘంలో ఈ సందర్భం కాని, పునరుత్థానం కాని చాలా వైభవంగా చేస్తాం. అయితే ఇక్కడ మనం ఒక ప్రశ్న వేసుకోవలసిన అవసరం ఉంది. మనం ఆచార క్రైస్తవులంగా మారుతున్నామా అని. ఒక వేళ అలా అయితే క్రీస్తు సిలువలో పడ్డ ప్రసవ వేధన వ్యర్థమైపోతుంది. ఆచారానికి, ఆధ్యాత్మికతకు చాలా వ్యత్యాసం ఉంది. నేను ఎటువైపు ఉన్నాను అన్నదే ఇక్కడ ప్రశ్న! ఈ మహా శుక్రవారం రోజు ఈ సిలువ సెగ మనల్ని తాకలేదనుకొండి, సిలువ పవిత్రత మనల్ని స్పృశించ లేదనుకోండి, ఈ సిలువలోతు మనకర్థం కాలేనుకొండి, ఈ సిలువలో జరిగిన ఈ మహాకార్యం, ఈ మహత్కార్యం, ఈ మహోత్యాగం మనల్ని మార్చలేదనుకొండి, మన మింకా ఆచార క్రైస్తవుల బ్యాచ్‌లోనే ఉన్నట్టు, అంతే! అంటే జీవం లేని క్రైస్తవులం. ఇది ఆచారంలో ఉన్న తప్పు కాదు. ఇది ఆచరణలో ఉన్న తప్పు. ఆచరించే వారిలో ఉన్న తప్పు, మనలో ఉన్న తప్పు! మార్కు సువార్త 7వ అధ్యాయంలో యేసు ప్రభు ఆచారాల గురించి మాట్లాడుతూ, అదే సందర్భంలో యెషయా ప్రవక్త చెప్పినటువంటి ఒక ప్రవచనం గురించి మాట్లాడారు. "మీ హృదయాలు నాకు దూరంగా ఉన్నాయి, మీ పెదవులు నన్ను ఆరాధిస్తున్నాయి" ఇదే యాంత్రికత అంటే! ఆచారం యాంత్రికంగా మారకూడదు. ఐహిక ఆచారాల నుంచి ధన వ్యామోహం నుండి మనల్ని విడిపించేది సిలువ. "నేను" అనే అహాన్ని ఎప్పుడైతే మనం విడనాడి సిలువను సమీపిస్తామో అప్పుడే ఆధ్యాత్మికంగా మనం ఎదగ గలుగుతాం. సిలువ అది మన నర నరాల్లోకి వెళ్లి అపాదమస్తకం మనల్ని స్పృశించాలి. మన ఆత్మల్ని తాకాలి. అప్పుడే ఇది మహా శుక్రవారమవుతుంది. మహా పర్వదినమవుతుంది. మహా త్యాగమవుతుంది. మనకొక మహద్భాగ్యం దొరకుతుంది. సిలువ తెచ్చే ఆశీర్వాదాలు అనుభవించిన వారికే అర్థమవుతుంది. సిలువ ఎప్పుడు కూడ ఒక చిహ్నంగా, ఒక సింబల్‌గా చూస్తే చాలా పొరపాటు. సిలువ అన్నప్పుడెల్లా సిలువ వేయబడిన క్రీస్తునే చూడాలి.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి




# పునీత అతనాసియుసు

## (బిషప్పు, శ్రీసభ పితామహుడు మరియు పండితుడు (క్రీ॥శ॥ 297 - 373)

ఈజిప్టులోని గొప్ప క్రైస్తవ విశ్వాసంగల కుటుంబంలో అలెగ్సాండ్రియా పట్టణంలో పునీత అతనాసియస్ గారు క్రీ॥శ॥ 297లో పుట్టారు. గొప్ప వ్యాపార కేంద్రమైన ఆ పట్టణంలో మంచి విద్య గడించారు. మంచి భావాలు ఉన్నత ఆశయాలతో పెరిగారు. తెలివి, జ్ఞానం స్వంతం చేసుకున్నారు. బంగారానికి పరిమళం అబ్బినట్లు ఉత్తమ భక్తిపరుడు కూడా అయ్యారు. వారు దేవుని సేవకుడుగా పనిచేయాలని డీకను కూడా అయ్యారు. వారి ప్రజ్ఞను ఎరిగి ఉండటంచే అలెగ్సాండ్రియా పీఠాధిపతియైన అలెగ్సాండరు గారు వారిని తమ కార్యదర్శిగా వేదాంత సలహాదారుగా నియమించుకున్నారు.

క్రీ॥శ॥ 325లో అసియామైనరు (టర్కి)లోని బితినియా మండలంలోని నైసియా పట్టణంలో అఖిల క్రైస్తవ పీఠాధిపతుల మహామండలి సమావేశం జరగ్గా అలెగ్సాండరు బిషప్పు గారు పండితోత్తముడైన అతనాసియస్ గారిని కూడా తోడ్కొని వెళ్లారు. ఈ సమావేశంలోనే క్రీస్తు దైవ స్వభావాన్ని తిరస్కరించిన ఎరియన్‌ను ఆయన అనుచరులను మత బహిష్కారం చేయడం జరిగింది. క్రీస్తునిలో దైవ మానవస్వభావాలు అణిగి ఉన్నాయని తిరుగులేని విధంగా తీర్మానించడం జరిగింది. ఈ మహాసభల్లో పండుముసలివారైన తమ బిషప్పు గారి తరపున అతనాసియస్ గారే చర్చల్లో పాల్గొన్నారు. గలేరియన్ వేదహింసల్లో అష్టకష్టాలుపడి అంతగా మాట్లాడేశక్తి లేకున్న తన బిషప్పుగారి భావాల్ని అతనాసియస్ గారు చాలా చక్కగా విశదపరచగలిగారు.

క్రీ॥శ॥ 328లో అలెగ్జాండ్రియా పీఠాధిపతి మరణానంతరం అతనాసియస్ గారిచే ఆ ఖాళీ పూరింపబడింది. కేవలం 31వ ఏటనే వారు బిషప్పు అయ్యారు. వారి యొక్క 46 సంవత్సరాల సుదీర్ఘ అపోస్తోలిక పాలనలో తమ చిన్నమంద అభివృద్ధికి ఆదర్శానికి పూర్తి శ్రద్ధ వహించారు. అయితే శ్రీసభకు వ్యతిరేకంగా పోతున్న ఎరియనిజం శాఖవారు చక్రవర్తి రాజరిక పలుకుబడితో కుట్రచేసి 17 సం॥ల వరకు బిషప్ అతనాసియస్ గారికి పదవీ భ్రష్టుల్ని చేసి దాదాపు 5సార్లు దేశ బహిష్కారం గావించారు. ఎన్ని జరిగినా క్రీస్తు దైవత్వాన్ని పరిపూర్ణంగా నమ్మి ప్రచారం చేసి ఆ విశ్వాసం కోసం ఎన్ని అపాయాలు, హింసలు ఎదురైనా క్రీస్తు దైవ యోధుడుగా పేర్గాంచారు.

పగ, కోపం, ద్వేషం అంటే ఏమాత్రం పొడగిట్టని బిషప్ అతనాసియస్ గారు, కేవలం దయ

ప్రేమలతో ఓపికతో మంచి మాటలతోనే విరోధులకు నచ్చజెప్ప ప్రయత్నించేవారు. వారు ఉన్న పళంగా మాట్లాడే చతురోక్తులు ఒక్కోసారి శత్రువుల గుండెల్లో ఈర్ష్య పుట్టించేవి. ఆనాటి మతపరమైన రాజరిక వత్తిళ్లలో 'ప్రపంచానికి ఎదురు నిలిచిన అతనాసియస్' అని అప్పటి పరిస్థితుల్ని బట్టి విశ్వాసులంటారు. మరియు కతోలిక శ్రీసభ విశ్వాస పితామహుడు. వేదాంత శాస్త్రంగా రూపించి చెప్పగల సమర్థ పండితుడని కీర్తిస్తుంటారు. సుదీర్ఘ 50ఏండ్ల జటిల క్రైస్తవ చరిత్రలో కతోలిక క్రైస్తవ విశ్వాసానికి గౌరవానికి ఐక్యతకు వీరే ప్రధాన మద్దతుదారుల్లో ఒకరుగా విరాజిల్లారు. క్రీ॥శ॥ 381లో కాన్స్టాంట్ నోపుల్‌లో జరిగిన క్రైస్తవ మతాధిపతుల సమావేశంలో ఎరియనిజం పూర్తిగా ఓడింపబడి కతోలిక విశ్వాసం పూర్తి విజయం సాధించి అసలు సమస్య సద్దుమణగడంతో బిషప్ అతనాసియస్ గారికి మంచి రోజులు మనశ్శాంతి లభించాయి. వారు తమ 76వ ఏట క్రీ॥శ॥ 373 మే 2వ తేదీన విరోధులచే హత్యగావింపబడి వేదసాక్షి మరణమొంది మహానీయ పునీతునిగా ప్రకటింపబడ్డారు.

పునీత అతనాసియస్ గారు తమ 20సం॥ల వయస్సులో డీకనుగా ఉన్నప్పుడే క్రీస్తు భగవానుని మనుష్యావతార మరణ పునరుత్థానాలపై ఒక పుస్తకం మరియు ఎరియనిజం ఖండన చరిత్ర వ్రాశారు. ఈజిప్టు నిర్జన ప్రదేశాలైన అడవుల్లో తపమాచరించే సన్యాసులు గురువులకు లేఖ ఇత్యాది రచనలు చేశారు. 'అతనాసియస్ విశ్వాస సంగ్రహం' కూడ వెల్లడైంది కాని, అదివారు నేరుగా వ్రాసిందికాదు. వారి రచనల్లో నుండి వారు వెలుబుచ్చిన విశ్వాససత్యాల్నే కూర్చి విశ్వాసులు తయారుచేసిన జపంగా చెప్పబడుతుంది.

పునీత అతనాసియస్ గారు తమ జీవితంలో మానవాళికి అందించిన విజ్ఞప్తి ఏమిటంటే 'ప్రతి ఒక్కరు ఈ లోక సుఖాలకై వెంపర్లాడక వైరాగ్య జీవితంకు ప్రాధన్యతనివ్వాల'ని అర్థించారు.

**ధ్యానాంశం:**

**చెడు చేయకుండ ఉండటమే న్యాయం అని కాదు, మంచి చేయకుండ ఉండటం కూడ చెడుచేసినట్లే అవుతుంది. న్యాయశాస్త్రం ప్రకారం ఏ విధంగానైనా అపరాధమే (పునీత అతనాసియ)**

**మంచి పనులు చేసిన తలయెత్తుకొని తిరుగగలవు. చెడు పని చేసిన పాపము వచ్చి నిన్ను మ్రింగజూచును (ఆది 4,7)**

**ప్రభూ!**

**నీవు నా పక్షమున నిల్చి నన్నాదుకొంటివి.**

**నా ప్రాణమును కాపాడితివి**

**(విలాప గీతాలు 3,58)**




గత సంచిక తరువాయి భాగం

### 5.7 విదేశీయ స్త్రీ విశ్వాసం 7,24-30

యూదయేతర స్త్రీ గ్రీకు మాట్లాడే స్త్రీ విశ్వాసమునకు మెచ్చి యేసు దయ్యం పట్టిన ఆమె కుమార్తెను స్వస్థపరిచాడు. యేసు కేవలం యూదులకు మాత్రమే కాక అందరికి రక్షకుడు. మొదట తిరస్కరించినటుల అన్పించినను విశ్వాసంతో కూడిన పట్టుదల, పట్టువదలని ఆమె ప్రార్థన యేసు ఆమె విన్నపమును మన్నించినట్లు చేసింది. మనం కూడా అధైర్యపడకుండా, నిరుత్సాహమునకు గురికాక, ప్రార్థనలో పట్టుదల కలిగి ఉండాలి. దేవుని యందు నమ్మకముంచు ప్రతివ్యక్తిని యేసుశక్తి, కీడు నుండి విముక్తి చేస్తుంది.

### 5.8 మూగచెవిటి వానికి స్వస్థత 7:31-37

మార్కు యేసు - యెషయా ప్రవక్త ద్వారా తెలియజేయబడిన మెస్సయా అని తెలియజేస్తున్నాడు. “అపుడు గ్రుడ్డివారు చూతురు. చెవిటివారు విందురు. కుంటి వారు లేడివలె గంతులు వేయుదురు. మూగవారు సంతసంతో కేకలిడుదురు” (యెషయా 35,5-6). అంతేగాక ఈ మెస్సయా యెషయా ప్రవచించిన బాధామయ సేవకుడు కూడా (యెషయా 53,1-5). అందువలననే మెస్సయాగా తను కేవలం అద్భుతములు, స్వస్థతలు చేయు శక్తిగా అపార్థమునకు గురికాకుండుటకై తాను గావించిన స్వస్థతలను ప్రచారం చేయకుండా ఆజ్ఞాపించాడు. మార్కుకు యేసు యెషయా ప్రవచనముల పరిపూర్తి. యేసు మూగ, చెవిటి, గ్రుడ్డి

వారిని స్వస్థపరిచే వాగ్దానం చేయబడిన మెస్సయా. అదే విధంగా ఆయన, తన ప్రజల కోసం మరణించే బాధామయసేవకుడు.

### 5.9 నాలుగువేల మందికి ఆహారం 8,1-10

యేసు మరొకమారు మూడురోజుల పాటు తన బోధను ఆలకిస్తున్న 4వేల మందికి ఏడు రొట్టెలు, కొన్ని చేపలతో అద్భుత విధమున ఆకలి తీర్చాడు. ప్రజలు భుజించగా మిగిలిన వాటిని శిష్యులు ఏడుగంపలలో నింపారు. కడరాత్రి భోజన సమయంలో ప్రభువు రొట్టెను తన శరీర చిహ్నముగా చేస్తూ చేసిన సంజ్ఞలనే ప్రభువు ఇక్కడ చేశాడు. రొట్టెను తీసుకొని, ఆశీర్వదించి, త్రుంచి తన శిష్యుల కిచ్చుచూ "దీనిని మీరు తీసికొని, భుజింపుడు. ఇది నా శరీరము" అనెను (మార్కు 14,22; 1కొరింతీ 11,24). ప్రభువు రొట్టె ద్వారా మాత్రమే కాదు, దివ్యసత్ప్రసాదం ద్వారా మన ఆకలిని తీరుస్తున్నాడు. ప్రభువు అద్భుత విధమును ఐదువేల మందికి (6,30-44) ఇప్పుడు 4వేల మందికి రొట్టెలు, చేపల ద్వారా ఆకలి తీర్చటం దివ్యసత్ప్రసాదమునకు సూచకములుగా ఉన్నవి. రొట్టె రసములను తన రక్తశరీరములుగా రూపాంతరం చేయు పెద్ద అద్భుతమునకు ఈ రెండు అద్భుతములు సూచకములుగా ఉన్నవి (యోహాను 6,52-59).

### 5.10 పరిసయ్యుల వంచకబుద్ధి 8:11-13

యేసు చేస్తున్న అద్భుతచర్యలను గమనిస్తూ కూడా పరిసయ్యులు నిరంతరం ఆయనను దైవత్వ గురుతును చూపించమని శోధించారు. ఇది వారి హృదయ కాఠిన్యతను సూచిస్తుంది. విశ్వసించు మనసు కలవారికి యేసుని అధికార పూరిత మాటలు, అద్భుత క్రియలు సరిపోతాయి. అందువలననే యేసు వారికి గురుతునివ్వ నిరాకరించాడు. వారి హృదయకాఠిన్యతకు చింతించాడు. ఆకలిగొన్న ప్రజలను చూసి జాలినొందిన యేసు పరిసయ్యుల అవిశ్వాసమునకు వేదననొందాడు. యేసు మానవునిగా అన్ని ఆవేశాభావములకు లోనయ్యాడు.

### 5,11 దుర్బోధను గూర్చి హెచ్చరిక 8,14-21

ఈ విభాగంలో శిష్యుల బుద్ధి మందగింపుకు మందలిస్తున్నాడు. యేసు శిష్యులను పరిసయ్యుల హేరోదియుల దుర్బోధను గూర్చి హెచ్చరిస్తున్నాడు. కాని శిష్యులు తాము రొట్టెలను తీసుకురావటం మరచిపోవుట వలననే తమను హెచ్చరిస్తున్నాడని భావించారు. యేసు రెండుసార్లు అద్భుత విధమున 5వేల మందికి, 4వేల మందికి ఆకలితీర్చుట గమనించినను వారు యేసు శక్తిని గ్రహింపలేక పోయారు. కొద్దిగ పులిసిన పండి మిగిలిన పిండినంతా ఎలా పులియబెడుతుందో పరిసయ్యుల హేరోదీయుల దుర్బోధకూడా ప్రజలనందరిని ప్రభావితం చేసి పెడత్రోవన నడిపిస్తుంది. పరిసయ్యులు యేసు పిలుపుకు స్పందించక (1,14-15) ఏ మాత్రం పశ్చాత్తాపము విశ్వాసంలేక తమ హృదయములను కాఠిన్యపరచుకొని దైవత్వగురుతుకై యేసును శోధించారు. అలాగే హేరోదు గూడ బప్తిస్మ యోహాను బోధన ఆలకించి పాపము విడనాడక యోహానునే తుదముట్టించాడు (6,14-29). అందువలననే యేసు అటువంటివారి దుర్బోధగూర్చి జాగురూకత వహించమని శిష్యులను హెచ్చరించాడు. కాని శిష్యులు ఈ హెచ్చరికలోని భావాన్ని గ్రహించక రొట్టెలను గూర్చి ముచ్చటించారు. యేసు వారిని మరొకమారు మందలించాడు. హృదయకాఠిన్యంతో పరిసయ్యులు, హేరోదీయులు యేసు అద్భుతచర్యలను చూసి యేసును దేవుని కుమారునిగా గుర్తించలేదు, అంగీకరించలేదు. శిష్యులు మందమతితో యేసును మెస్సయాగా గుర్తించలేకపోయారు. ఈనాడు మనం కూడా దుర్బోధనల గురించి జాగురూకత వహించాలి. యేసునందు అచంచలమైన, గాఢమైన విశ్వాసాన్ని కలిగియుండాలి.



# ఫాతిమా జపమాల మాత

1917 మే 13వ తేదీ నాటికి మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమై మూడవ సంవత్సరం గడుస్తోంది. 80 లక్షలమంది ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలోనే రష్యా దేశంలో బోల్షెవిక్ విప్లవం వచ్చి, లెనిన్, ట్రాట్స్కీ నేతృత్వంలో కమ్యూనిస్టుల ప్రభుత్వం గద్దెనెక్కింది.

ఈ సమయంలో పోర్చుగల్ దేశంలో 'ఫాతిమా' అనబడే ఒక చిన్న పట్టణం ఉంది. ఆ పట్టణం వద్ద గొర్రెలు మేసుకునే లూసి, ఫ్రాన్సీస్, జసింత అనే ముువ్వురు పిల్లలకు దేవుని తల్లి మరియమాత తొలిసారిగా దర్శనమయ్యారు. దఫాలు దఫాలుగా ఆరుసార్లు ప్రత్యక్షమవడం విశేషం. ఆ తల్లి ఆ పిల్లల ద్వారా లోకానికి ప్రత్యేక సందేశమందించారు.

యుద్ధం చేత ప్రపంచం చిన్నాభిన్నం అవుతుందని ఆమె సందేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. మానవులు తమ ఆలోచనల ద్వారా, మాటల ద్వారా, అనేక పనుల ద్వారా చేస్తున్న వివిధ పాపాలు, అన్యాయాలకుగాను ప్రభువు ఎంతో వ్యధ చెందుతున్నారని తెలియజేశారు. పాపాత్ములు మనస్సు మార్చుకోవాలి, చేసిన పాపాలకు దు:ఖపడాలి, ప్రాయశ్చిత్తం చేసుకోవాలని ఆ తల్లి తమ సందేశంలో మానవాళి శ్రేయస్సు కోరి హెచ్చరించారు. వీరిని నరకం నుండి రక్షించడమే ఆయమ్మ ప్రత్యేక సందేశ తాత్పర్యం. యేసు నేర్పిన దేవుని ప్రేమ, సోదర ప్రేమను మానవాళి ఆచరించాలని చెప్పక చెప్పారు.

అంతే కాకుండా ప్రపంచ శాంతి కోసం సమైక్యత కోసం భక్తితో జపమాలను ప్రార్థించమని ఆ తల్లి కోరారు. ప్రతిరోజు ఈ జపమాలను వల్లించడం మరువరాదని మరీ మరీ కోరారు. అలాగే ప్రతి గుర్తుకు చివరన "ఓనా యేసువా! మా పాపములను మన్నిచండి. నరకాగ్ని నుండి మమ్ము కాపాడండి. ఆత్మలన్నింటిని ముఖ్యముగా మీ కృపకు అత్యవసరమైన వాటిని మోక్షమునకు తీసొకొనిపొండి". అనే ప్రార్థనను కూడ వల్లించమని మాత కోరారు.

1917 అక్టోబరు 13వ తేదీన ఆ ముగ్గురు పిల్లలకు చివరిసారిగా ప్రత్యక్షమై "నేనే జపమాల మాతను. మానవాళి చేస్తున్న పాపాల కోసం ప్రాయశ్చిత్తం పొందాలని అడిగేందుకు నేను ఇచ్చటికి వచ్చాను. మనుష్యులు తమ పాపాలతో ఇప్పటికే ప్రభువును అనేక రకాలుగా హింసించారు". అని తమ కడపటి దర్శనంలో దేవమాత తమ మనోవ్యధను వ్యక్తం చేశారు.

ప్రతి శనివారము, మే మాసపు అన్ని రోజుల్లో ఆ తల్లి నేర్పిన జపమాలను ప్రత్యేకంగా చెప్పేందుకు శ్రీసభ ఏర్పాటు చేసింది. అనుదిన సాయంత్రాలు కూడా భక్తులు జపమాల చెప్తుంటారు.

**ధ్యానాంశం :-**

గతంలో నాకు జపమాలను ప్రార్థింప సమయం దొరికినట్లయితే, ఇప్పటికి మారు మనస్సు పొందని వ్యక్తిని చూసేవాణ్ణే కాదు (పు. క్లెమెంటు)

# శుభవచనం బైబిల్ క్విజ్

**2 మక్కబీయులు 1-15 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ...........................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్...............................

1) ఐనను నీవు .......................................................... న్యాయము తప్పని వాడవు.

2) కాని అతడు అవమానకరముగా జీవించుట కంటె ................................చనిపోవుట మేలని యెంచెను.

3) ఇచట మేము మీ కొరకు ................................................... అర్పించుచున్నాము.

4) ........................................... కీడును తలపెట్టిన వారిని అతడు అక్కడికక్కడే కూల ద్రోయును.

5) ప్రభువు తన్ను సేవించు వారిని తప్పక ........................................... అతడు పేర్కొనెను.

6) ఆ కరుణామయుడైన దేవుడు మీకు మరల .........................., ........................., దయచేయును.

7) వారు ప్రభువు ................................., .............................. పాటించిరి. కనుక ప్రభువే వారికి రక్షకుడయ్యెను

8) తమ పూర్వులు విలువతో చూచిన .................................................... వారు లెక్కచేయరైరి.

9) ధర్మశాస్త్రము వారి ........................................................ నుండి విడిపోకూడదని చెప్పెను.

10) వారు ప్రభువు ........................................................... పాటింపవలయునని చెప్పెను.

11) తన ప్రజల కొరకే ................................................................ నిర్మింప చేసెను.

12) గుడారముల పండుగవలె ఈ ................................................ కూడా ఏడునాళ్ళు జరిగెను.

13) క్రొత్తయిల్లు కట్టువాడు ........................................................................ కంతటికి బాధ్యుడు.

14) ప్రజలు వసించు ప్రదేశములకెల్ల వెళ్లి .............................................. మహిమను ప్రకటించును.

15) అతడు స్వర్గము వైపు చేతులు చాచి .............................................. చేయు దేవునికి మనవి చేసెను.

16) ప్రభువు వారికి ............................................................................ ప్రసాదించెను.

17) అతడు మనలను ......................................................................... నుండి కాపాడెను.

18) బాల్యము నుండియు అతడు ప్రభువు ...................................................బద్ధుడై జీవించెను.

19) వారు వారముల పండుగకు కొంచెము ముందుగ ........................................... చేరుకొనిరి.

20) అతడు ఈ పాపమును పూర్తిగా ........................................................... ప్రార్థనము చేసిరి.

21) ఆ నగరమున ..................................................................... గోపురము కలదు.

22) ప్రభువు తన ..................................................................... నెల్లరిని రక్షించెను.

23) ప్రభువు నుండి మనకు ......................................................................... లభించును.

24) వారు గీతములతోను ............................................................ ప్రభువును కొనియాడిరి.


25) కాని యూదా అతడనుచరులు .................................................... చేయుచు పోరు మొదలు పెట్టిరి.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ మే నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: మత్తయి సువార్త 1-14 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"ఈ మాటలు పలికిన పిదప వారు చూచుచుండగా ఆయన పరలోకమునకు కొనిపోబడెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ, ఒక మేఘము ఆయనను కమ్మివేసెను. ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశము వైపు తేరి చూచుచుండిరి. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ, ఒక మేఘము ఆయనను కమ్మివేసెను" (అ.కా. 1,9-10). ఈ చిత్రాన్ని తెలిపే 7రంగులమయం చేద్దాం.



**పేరు:.................................వయస్సు........తరగతి........స్థలం....................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ మే నెల 25 తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**"చిన్న బిడ్డలను నా యొద్దకు రానిండు... అట్టివారిదే పరలోక రాజ్యము" (మత్తయి 19,14)**

**"పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"**

**ప్రియమైన చిన్నారులారా...!**

**"మానవుడు మమ్ముపోలి మావలె ఉండును" ఆది 1,26**

పిల్లలూ! మీరు ఎవరి పోలికో తెలుసా? తండ్రి దేవుని పోలిక, యేసయ్య రూపం పవిత్రాత్మ దేవుని సాదృశ్యం.

మనలో కొందర్ని చూసి ఇరుగు పొరుగు వారు నీవు అచ్చం మీ నాన్నలాగా ఉంటావు, మీ అమ్మలాగా వుంటావు అంటుంటే అమ్మ నాన్న సగర్వంగా మురిసిపోతారు అవునా? నిజానికి దేవుని వాక్యం చెబుతున్నట్లుగా మనం ఒక్కొక్కరం దేవునిలాగా, దేవుని సాదృశ్యంలో, దేవునికి ఇష్టమైన రూపంలో సృష్టించ బడ్డాము. అంటే, మనం అసలైన సిసలైన దేవుని బిడ్డలం.

కాబట్టి మనం నల్లగా వున్నా, తెల్లగావున్నా, పొడవుగావున్నా, ఎలా ఉన్నా, నీవు నీలాగే ఉండాలన్నది దేవుని ప్రణాళిక. కాబట్టి నీ కళ్ళు బాగోలేదని, ముక్కు బాగోలేదని, ముఖం బాగోలేదని ఎవరైన అంటే పట్టించుకోనవసరం లేదు. నీవు దేవునికి అతి ప్రియమైన బిడ్డవి. దేవుడు నిన్ను నన్ను తన రూపంలో సృష్టించాడు. మనకు తనకిష్టమైన రూపాన్నిచ్చిన తండ్రి దేవునికి కృతజ్ఞతలు చెబుదామా!

"తండ్రి దేవా స్తోత్రం. నన్ను నన్నుగా నీ లాగే పెరిగే కృపనీయండి.

నేనంటే నీకు ఇష్టం. నువ్వంటే నాకు చాలా ఇష్టం.

నేను నిన్ను ప్రేమిస్తున్నాను.

నీ ప్రేమకు నన్ను సమర్పించుకుంటున్నాను".

**"యేసయ్యా, నిన్ను నేను ప్రేమిస్తున్నాను"**

ప్రతిరోజు, ఈ నెలంతా ఈ చిన్న ప్రార్థన చేద్దాం. దేవుని ప్రతిరూపాన్ని ఒకరిలో ఒకరం దర్శిద్దాం.

**ఈ రెండు దైవవాక్యాలను చదువుదాం, కంఠస్థం చేసుకుందాము.**

1. నేను మాతృ గర్భమున పడినప్పటి నుండి యేసు ప్రభువు నన్నెనుకొనెను" (యెషయా 49,5)

2. "నేను నీ పేరు నా అరచేతుల మీద వ్రాసికొంటిని" (యెషయా 49,16)



# యువకులకు గౌరవము బలము

''యువకులకు గౌరవము బలము'' (సామెతలు 20,29) "యువకులారా! దుష్టుని మీరు ఓడించుటచే మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 2,13) యువతా, మీరు ఉన్నత స్థాయిని చేరుకోవాలన్నదే మీ ఉజ్వల భవిష్యత్తుకై ప్రార్థించే ప్రతి ఒక్కరి అభిలాష. ఘనత వహించిన పునీత రెండవ జాన్‌పాల్ పాపుగారు యువత పరిపూర్ణంగా ఎదగడానికి మీకున్న శక్తియుక్తుల మూలాల్లోకి వెల్లాలి అని పదేపదే గుర్తు చేశారు. ఆయన విదేశాలలో పర్యటిస్తున్నప్పుడు యువతతో "మీరు మీ ఖండము అభివృద్ధి చెందడానికి అద్భుతమైన కృషి చేస్తున్నారు. మీ ఉత్సాహమే మీ దేశానికి బలం" అని బోధించారు. యువతలో ఉత్సాహాన్ని పెంపొందించే లక్ష్యాన్ని మనం పాపుగారి మాటల్లో చూడవచ్చు. మానవ జీవితంలో అమూల్యమైన యవ్వనంలో ఉన్న యువత వైపు ఈ లోకం ఈ లోకం ఆశతో చూస్తున్నది.

ఈ దేశానికి, సమాజానికి మరియు శ్రీసభకు యువతే శక్తి. యువత దేశప్రగతికి తనవంతు తోడ్పాటు నందించాలి. ఒకవ్యక్తి జీవితంలో 15సం॥ నుండి 35 సం॥ వయస్సు అనేది గర్వించదగిన ప్రాయం. ఈ వయస్సు వారిని మనం మూల్యాంకనం చేస్తే ఈ వయస్సులోనే వారు అద్భుతమైన, అసాధ్యమైన ఘన కార్యాలను వారు సాధిస్తారు. చాలా మట్టుకు వారు తమకు సాధ్యమయినంతవరకు తమ జీవిత లక్ష్యాన్ని సాధిస్తారు. అయినప్పటికీ వారు ఏకాంతంగా పని చేయడానికి ఇష్టపడతారే కాని తమ జీవితంలో

అనేకమైన పొరపాట్లు చేస్తూ దాని నుండి గుణపాఠం నేర్చుకునే అవకాశం ఇవ్వరు. ఇది యువతలో ఉన్న లోపం. వారు నివసిస్తున్న సమాజంలో వారు తమ సామర్థ్యాన్ని, ప్రతిభను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. యువత నుండి అందురూ గొప్ప కార్యాలను ఆశిస్తారు. ఇదే యువత మరియు బలహీనత.


యవ్వన కాలంలో మనం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవలసి ఉంటుంది. ఏదేమైనప్పటికీ యువతకు వారికున్న శక్తి సామర్థ్యాలతో పాటు అనుభవం, వివేకం తోడైతే ఉన్నత శిఖరాలను చేరుకోగలరు అన్నది సత్యం. యువత్వాన్ని దాని సంపూర్ణతలో జీవించడానికి ప్రయత్నిద్దాం..!

"నీవు వయస్సులో చిన్న వాడవని నిన్ను ఎవరూ అవమానింపకుండునట్లు చూచుకొనుము. నీ మాటలలో, ప్రవర్తనలో, ప్రేమలో, విశ్వాసములో, పవిత్రతలో విశ్వాసులకు ఆదర్శముగా ఉండుము" (1 తిమోతి 4,12).

**"దేవా! నీవే నాకు దిక్కు, నా నమ్మిక.**
**యవ్వనము నుండి నేను నిన్నే ఆశ్రయించితిని"**
**(కీర్తనలు 71,15)**

---

## ప్రార్థనాంజలి ప్రార్థన పుస్తకము





ఈ ప్రార్థనా పుస్తకము కుటుంబంలోని ఒక అమూల్య నిధిగా పరిగణించి దీనిని ఉపయోగించుకొని, ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం కృషి చేయండి. ఇందులోని మొదటి భాగంలో అందరు నేర్చుకోవాల్సిన ప్రాథమిక ప్రార్థనలున్నాయి. రెండవ భాగంలో, విశ్వాసులందరు తెలుసుకోవాల్సిన విశ్వాస సత్యాలు కనిపిస్తాయి. ఈ సత్యాలను అందరు శ్రద్ధగా చదివి నేర్చుకోవాలి. మూడవ భాగంలో వివిధ సందర్భాల కొరకు ప్రార్థనలు కలవు. ప్రతిదినం కుటుంబంలో ప్రార్థించాల్సిన ప్రార్థనలు నాలుగవ భాగంలో ఉన్నాయి. తపస్సు కాలంలోని శుక్రవారాల్లో సిలువ మార్గము చెప్పడానికి వీలుగా ఐదవ భాగంలో సిలువ మార్గం ముద్రించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయ మిత్రునిగా భావించి ఎల్లప్పుడూ ప్రార్థనా శక్తితో జీవించే అలవాటును స్వంతం చేసుకోండి.

**ప్రతులకు మమ్ములను సంప్రదించండి.**

# బైబిల్ దృశ్యమాలిక


కొన్ని రోజుల పిదప....
మనము ఒక దేవున్ని చేయాలి.
మన కంటికి కనబడుతూ, ఊరేగింపుగా మోసు కెళ్లడానికి వీలయ్యే దేవుడు
యెహోవా తప్ప ఏ దేవుడు మనకొద్దు. ఈజిప్టు దాస్యం నుండి మనల్ని విడిపించిన దేవుడు ఆయనే!
మాకు కనబడే దేవుడు కావాలి.
“మోసెస్”ను తిరిగి రానీయండి
నెలయినా ఆయనా మాకు కనబడలేదు. నీకెందుకు? మేము చెప్పినట్టు చెయ్యి. చేస్తావా లేదా?
సరే మీ ఇష్టం బంగారం అంతా ఇటుతేండి.
ఇవ్వండి ఇవ్వండి! ఇదంతా కలిపి మనకు కనిపించే ఒక దేవున్ని తయారు చేద్దాం
అందమైన ఒక బంగారు దేవుడు !


అదే సమయంలో
మోసెస్ !
ఇశ్రాయేలీయులతో
ఇలా చెప్పు.
ప్రభూ! దేవా,
నలభై రోజులయింది.
నీ 'మౌనం' ఇంక
సహించలేను.
!!


నేను యెహోవాను. మిమ్ము ఈజిప్టు
నుండి విడిపించుకు వచ్చింది నేనే.
నా స్వరం విని నా ఒడంబడికకు మీరు
గట్టిగా కట్టుబడివుంటే, మీరు
అన్ని జాతుల కన్నా నా సొంత జనులుగా
ఉంటారు.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**1 మక్కబీయులు గ్రంథము 1-16 అధ్యాయాలు**

1). మంచివాడు, దయ కలకాలము (4,24)

2). యూపతోరు (6,17)

3). స్నేహితులుగా (10,27)

4). పవిత్ర గ్రంథములే (12,9)

5). యోహాను (16,1)

6). యెరూషలేమునకు (1,29)

7). దావీదు, తనయులను, శాశ్వతముగా (2,57)

8). మూడువేల (4,6)

9). ప్రాణములు (1,18)

10). కీర్తి (3,7)

11). శాశ్వతమైన (6,44)

12). ప్రార్థనలను (7,37)

13). యోనాతాను (9,31)

14). నేరములకు, కరుణింపుము (13,46)

15). యిస్రాయేలీయులకు (3,46)

16). ప్రభువు (4,10)

17). హృదయుడును, అభిమానము (6,11)

18). యిస్రాయేలు (4,30)

19). యోహాను (2,5)

20). స్తుతి గీతములు (5,54)

21). యెరూషలేము (10,31)

22). యెరూషలేము (14,19)

23). దేశాధిపతిగను, సైన్యధిపతిగను (14,42)

24). ధర్మశాస్త్రమును (2,21)

25). రక్షించుటకు (5,12)

**వచ్చే నెల పాఠ్యాంశం: మత్తయి సువార్త 1-14 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్** మాకు పంపించండి

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com